# సీఎంను కలిసిన మండల అధ్యక్షులు డిఎల్

గుడిబండ, నవంబర్ 8 ప్రభాతవార్త



ముఖ్యమంత్రితో మాట్లాడుతున్న డిఎల్

గుడిబండ వైకాపా మండల అధ్యక్షులు డిఎల్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హంద్రీనీవా కాలువ ద్వారా మడకశిర ప్రాంత ప్రజలకు సాగు నీరు అందిస్తే మా ప్రాంతం రైతుల జీవన విధానాలు మెరుగుపడతాయని, ముఖ్యమంత్రిని కోరామన్నారు. అలాగే మడకశిర నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని, ఎంఎల్ఏ తిప్పేస్వామికి మరోసారి అవకాశం కల్పించాలని కోరామన్నారు.

# బదిలీపై వెళ్లిన సర్వేయర్ పుట్టరాజు

గుడిబండ, నవంబర్ 8 ప్రభాతవార్త



పుట్టరాజును సన్మానిస్తున్న అధికారులు

గుడిబండ మండల తహశీల్దారు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మండల సర్వేయర్ పుట్టరాజు గుత్తి మున్సిపల్ సర్వేయర్ గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దారు కార్యాలయంలో అధికారులు, ప్రజలు పాల్గొని ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కార్యాలయ సిబ్బంది ఆయన సేవలను కొనియాడారు. అలాగే సర్వేయర్ పుట్టరాజును అధికారులు, ప్రజలుపాల్గొని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగభూషణం, డిప్యూటీ తహశీల్దారు రామ్ భూపాల్‌రెడ్డి, ఆర్ఐ బిలాల్, గ్రామ సర్వేయర్లు శ్రీరంగప్ప, మల్లికార్జున, విఆర్ఓలు, నరసింహమూర్తి, తిప్పేస్వామి తదితర తహశీల్దారు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ విజయవంతం

**- కడప ఉక్కు పరిశ్రమ ప్రారంభించాలి విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ ఆపాలి ఏఐఎస్ఎఫ్**

**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనుమంతరాయుడు**

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త



బంద్ చేయిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు

కడప ఉక్కు పరిశ్రమ ప్రారంభించాలని, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలని కళ్యాణదుర్గం నియోజకవర్గం విద్యా సంస్థలు బంద్ విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనుమంతరాయుడు మాట్లాడుతూ.. దేశంలో ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని గొప్పలు చెప్పి అధికారంలోకి వచ్చిన నరేంద్రమోదీ ప్రభుత్వం ఎక్కడా కూడా ఉద్యోగాలు కల్పించిన పాపాన పోలేదన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి నేను అధికారంలోకి వస్తే ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తానని అనేక హామీలు ఇచ్చి ఉద్యోగాలు కల్పించలేదన్నారు. ఈ రాష్ట్రంలో లక్షల మందికి ఉద్యోగాల కల్పిస్తూ ఉపాధి కల్పిస్తూ వాళ్ల కుటుంబాలు పోషణకు ఆసరాగా నిలుస్తున్న విశాఖ ఉక్కు పరిశ్రమ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కుమ్మక్కై విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయాలని చూడడం చాలా దారుణమని మండి పడ్డారు. అయ్యా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయండి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి అని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అనేక దఫాలుగా పోరాటాలు చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రకాష్, సాయి దినేష్ తాలూకా అధ్యక్ష, కార్యదర్శిలు మహ్మద్‌సాయి, తాలూకు ఉపాధ్యక్షులు సిద్దు, వంశీ, తాలూక సహాయ కార్యదర్శి శివమూర్తి, వరుణ్, శ్రీనివాసులు, మధు, ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు పండు మురళీ, నోవా జశ్వంత్, దేవరాజ్, రేవంత్ తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి దృష్టికి ఉపాధ్యాయ సమస్యలు

**-వైఎస్ఆర్‌టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి.రమణారెడ్డి**

పుట్టపర్తి, నవంబర్ 08, ప్రభాతవార్త



ముఖ్యమంత్రికి సమస్యలు విన్నవిస్తున్న పి.వి.రమణారెడ్డి

రైతుభరోసా, పిఎంకిసాన్ పంపిణీ కార్యక్రమానికి పుట్టపర్తి విచ్చేసిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిదృష్టికి ఉపాధ్యాయ సమస్యలను తీసుకెళ్ళినట్లు వైఎస్ఆర్‌టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి.రమణారెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ ఇంద్రప్రసాద్‌లు తెలియజేశారు. ముఖ్యంగా సిపిఎస్ రద్దు చేయాలని,లేనిపక్షంలో జిపిఎస్‌లో కొన్నిసవరణలు చేయాలని, కోరడం జరిగిందన్నారు. ప్రవీణ్‌ప్రకాష్ వల్ల అధికారులు,ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని, 12వ పిఆర్‌సి ఫిట్మెంట్‌తో వెంటనే అమలుచేయాలని, డిఎ బకాయిలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న పిఎఫ్‌లోన్‌ల మొత్తాన్ని చెల్లించాలనికోరడం జరిగిందన్నారు. దివంగత వైఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉద్యోగుల పట్ల సానుకూలంగా స్పందిస్తూ ఎంతో మేలుచేశారని, ఆయన లాగే మీరు కూడా అందరూఉద్యోగులకు,అన్నివర్గాలకు చేస్తున్నట్లుగానే ఉపాధ్యాయులకు కూడా మేలు చేయాలని, అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు. దీనిపై స్పందించిన సిఎం తప్పకుండా పరిష్కరిస్తానని ఆయన పిఎస్ భాస్కర్‌నుపిలిచి సదరు విషయాలను నమోదు చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, ప్రకాష్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, రాజశేఖర్, హర్షవర్ధన్ రెడ్డి, ఆదిశేఖర్, గోపాల్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# 10న షూటింగ్‌బాల్ జట్లు ఎంపిక

బుక్కపట్నంరూరల్, నవంబర్ 08, ప్రభాతవార్త

ఉమ్మడి నఅంతపురం జిల్లాలో షూటింగ్‌బాల్ అండర్ 19జూనియయర్స్ బాలబాలికల జట్లు ఈ నెల 10న శ్రీసత్యసాయి బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా షూటింగ్‌బాల్ అసోసియేషన్ సెక్రెటరీ ఎం.మనోహర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. 2005 జనవరి1వ తేది తరువాత జన్మించిన వారు ఈ ఎంపిక పోటీలలో పాల్గొనాలని, తమ ఆధార్ కార్డును వెంట తీసుకురావాలని కోరారు. ఇతర వివరాలకు 9573065966 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

# మండలంలో పల్లె పర్యటన

బుక్కపట్నంరూరల్, నవంబర్ 08, ప్రభాతవార్త



పరామర్శిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



గ్రామంలోని వీధులలో పర్యటిస్తున్న పల్లె, తెదేపా నాయకులు

మండల పరిధిలో మాజీమంత్రి పల్లె పర్యటించారు. మారాల గ్రామంలోని తెదేపా నాయకుడు రాజు ఇంటిలో శుభకార్యానికి హాజరయ్యారు. అదే గ్రామంలో పాముకాటుకు గురై బాధపడుతున్న బాషాను పరామిర్శించి ఆర్థిక సాయం చేయడంతోపాటు ఇటీవల మరణించిన నరసింహులు కుటుంబాన్ని పరామిర్శించి ఆర్థిక సాయం అందించారు. అలాగే పాముదుర్తి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన భార్యభర్తలు రామాంజినేయులు(35), అనిత(27) కుటుంబానికి పల్లె రఘునాథ్ రెడ్డి సానుభూతి ప్రకటించి చాలా బాధాకర విషయమని పరామర్శించి ఆర్థికసాయం అందించారు. వారి వారి కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసత్యకథనాలు బాధాకరం

**- కొత్తకోట సోమశేఖర్ రెడ్డి**

కొత్తచెరువు, నవంబర్ 08, ప్రభాతవార్త



కొత్తకోట సోమశేఖర్ రెడ్డి

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డికి తానుటికెట్ ఆశించి భంగపడినట్లు రాసిన కథనాలు శుద్ధ అబద్ధాలని, ఇటువంటి అసత్యకథనాలు బాధాకరమని వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర సిఇసి సభ్యుడు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ, రైతుభరోసా, పి.ఎం.కిసాన్ పంపిణీ సందర్భంగా పుట్టపర్తి విచ్చేసి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని తాము మర్యాదపూర్వకంగా కలుసుకొని స్వాగతం పలకడం జరిగిందే తప్ప ఓ దినపత్రికలో ప్రచురితమైనట్లు టికెట్‌ను గురించి ప్రస్తావనే తాము చేయలదన్నారు. ముఖ్యమంత్రిని మంత్రులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు కలిసిన తీరుగానే తాము కలవడం జరిగిందే తప్ప ఎవరిపై ఫిర్యాదులు కానీ, తమకు టికెట్‌ను కానీ ఆశించడానికి అది సందర్భమేకాదన్నారు. అటువంటి తరుణంలో తమ ప్రతిష్టను దిగజార్చుతూ అసత్యకథనాలు రాయడం శోచనీయమన్నారు. వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవడమే తమ లక్ష్యమని, ఇందులో ఎటువంటి విభేధాలకు తావులేదన్నారు. ముఖ్యమంత్రి కూడా తమను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి కుశల ప్రశ్నలు వేశారని, తన కుమారుడిని అభినందించి విద్యాసంస్థలను బాగా చూసుకోవాలని, పార్టీ కోసం కష్టపడి పని చేయాలని సూచించారన్నారు.

# వైసీపీ పాలనలో కనుమరుగవుతున్న అభివృద్ధి

**- టీడీపీ ఇన్‌చార్జ్ ఉమామహేశ్వర్‌నాయుడు**



బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం, నవంబర్ 8 ప్రభాతవార్త

వైసీపీ పాలనలో ఏ గ్రామంలో చూసినా అభివృద్ధి కనుమరుగైందని కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వర నాయుడు విమర్శించాడు. బుధవారం అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం, బ్రహ్మసముద్రం మండలం, ఎన్.కొండాపురం గ్రామంలో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో ఆయన మాట్లాడుతూ.. ఈ నాలుగున్నర ఏళ్ల పాలనలో దోపిడి అక్రమాలు అవినీతి దౌర్జన్యాలు కనిపిస్తున్నాయి తప్ప అభివృద్ధి పూర్తిగా శూన్యంగా మారిందన్నారు. ఏ గ్రామంలో చూసినా వైసీపీ ప్రభుత్వాన్ని చీదరించుకునే స్థాయికి వెళ్లిందంటే పరిపాలన ఏ విధంగా ఉందో స్పష్టంగా అర్థం అవుతుంది అన్నారు. అందుకోసమే మనమందరం సమిష్టిగా పోరాటం చేస్తూ టిడిపి విజయానికి కృషి చేస్తూ, సీఎంగా చంద్రబాబునాయుడు గెలిపించుకుందామంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వైసీపీ అరాచకాలకు ముగింపు పలుకుదాం

**- బికె.పార్థసారథి**



బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న బికె.పార్థసారథి

రొద్దం, నవంబర్ 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని కలిపి గ్రామంలో బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించి రాష్ట్రంలో వైసీపీ అరాచకాలకు ముగింపు పలుకుతామన్నారు. ఇంటింటికీ వెళ్లి టటిడిపి మేనిఫెస్టో సంక్షేమ పథకాలపై వివరించారు. ఈ సందర్భంగా బికె పార్థసారథి మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవసరం ఎంతైనా ఉందని చంద్రబాబుతో తిరిగి నీతి వంతమైన పాలన కొనసాగుతుందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి కుంటుపడిందని ఏపి ప్రభుత్వం ఖర్చు పూరీలతో విధానాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు. చంద్రబాబుకు ప్రజల నుంచి వస్తున్న జనాదరణ చూసి జగన్‌మోహన్‌రెడ్డి వెన్నెల్లో వణుకు పుడుతుంది అన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబుతో పోటీ తట్టుకోలేక ఆయనపై అక్రమ కేసులు బనాయించారన్నారు. అడ్డదారులు వెతుకుని ఇసుక, లిక్కర్ మట్టి మాఫియాలతో జగన్ ప్రభుత్వ కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారు. భవిష్యత్తులో అన్ని రంగాల్లో ఏపి అభివృద్ధి చెందాలంటే దానికి ప్రత్యామ్నాయం చంద్రబాబుని తమపై ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా అండగా ఉంటామనానరు. ఈ కార్యక్రమంలో శుభ రత్నమ్మ, చిన్నమయ్య, నరహరి, బికె.సాయి ఈసీ హరీష్, మురళీ, ఫకృద్దీన్, శ్రీనివాస్‌రెడ్డి నాయుడు సుధాకర్‌రెడ్డి, కార్యకర్తలు, గ్రామస్తులు అభిమానులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అండదండలతో ప్రభుత్వ భూముల్లో మట్టి దోపిడి...

**- ప్రభుత్వ ఆధికారులు చర్యలు తీసుకోని పక్షంలో పెద్దఎత్తున ఆంధోళనలు...**

**- గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్**



దోనిముక్కల గ్రామ పరిధిలోని మట్టి దోపిడి జరుగుతున్న ప్రదేశంలో టిడిపి శ్రేణులు.

గుంతకల్లు, నవంబర్ 08 ప్రభాతవార్త

గుంతకల్లు మండలపరిధిలోని దోనిముక్కల గ్రామ పరిధిలో గల ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 17లో చట్ట నిభంధనల అతిక్రమణగా పలువురు వైకాపా శ్రేణులు, కార్యకర్తలు సంయుక్తంగా ఎమ్మెల్యే అండదండలతో మట్టి దోపిడి చేస్తుండటంను అరికట్టాలనిగుంతకల్లు మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్‌చార్జ్ ఆర్.జితేంద్రగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పలువురు టిడిపి శ్రేణులతో పాటు కార్యకర్తలతో సంయుక్తంగా స్థానిక రెవెన్యూ డివిజనల్



ఆర్‌డిఓ శ్రీనివాసరెడ్డికు వినతిపత్రంను అందచేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ తదితర పార్టీ శ్రేణులు.

కార్యాలయంకు విచ్చేసి ఆర్‌డిఓ వి.శ్రీనివాసరెడ్డికి వినతిప్రతంను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్లు మండలపరిధిలోని దోనిముక్కల గ్రామ పరిధిలో గల ప్రభుత్వ భూములలోని గుట్టలు,బండరాళ్లను తొలగింపుతో మట్టిని అక్రమంగా తరలిస్తూ దోపిడీ చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే అండదండలతోనే పలువురు వైకాపా శ్రేణులు, కార్యకర్తలు యధేశ్చగా అక్రమాలకు పాల్పడుతూ అవినీతిమయంగా ప్రభుత్వ సంపదను దోచుకోవడం నీచమైన చర్య అని మండిపడ్డారు. ప్రస్తుతం మట్టిని తవ్వి దోపిడీగా దోచుకున్న ఆయా ప్రాంతాల స్థలాలలో నిరుపేద రైతులకు ఆదరణగా పట్టాలను అందించి వ్యవసాయం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అధికారులను కోరుతున్నామన్నారు. తాము స్వయంగా సదరు ప్రాంతంలో పర్యటించామని, అక్కడ ట్రాక్టర్లు, జెసిబి, టిప్పర్లు వంటి వాహనాలు ఉనాన్నయని మీడియాకు చూపించడం జరిగిందన్నారు. సదరు అక్రమాల, ఆక్రమణల, దోపిడీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్థులుగా ఉన్న ఆయా స్థలాలు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వ కార్యాలయాల ముందు పెద్దఎత్తున ఆంధోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదరహితంగా టపాసుల విక్రయాలు సాగాలి..

**- ప్రభుత్వ చట్టనిభంధనలు పాటింపు తప్పనిసరి... - ఆర్‌డిఓ వి.శ్రీనివాసరెడ్డి**

గుంతకల్లు, నవంబర్ 08 ప్రభాతవార్త

గుంతకల్లు పట్టణంలోని రైల్వేగ్రౌండ్ స్థలంలో పభుత్వ అనుమతులతో కూడిన లైసెన్స్ పొందిన వారు మాత్రమే దీపావళి టపాసుల విక్రయాలను సాగించాలని, అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రమాదరహితంగా విక్రయాలు సాగించాలని ఆర్‌డిఓ వి.శ్రీనివాసరెడ్డి హితవుగా ఆదేశించారు. బుధవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆయన టపాసుల విక్రయదారులతో పాటు సంబందిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా వ్యాపార కేంద్రాల దుకాణాలలో టపాసుల విక్రయాలుతో పాటు వాటి నిలువ చేయడంలో ప్రమాదరహితంగా చట్ట నిభంధనల మేరకు ఆచరణ తప్పనిసరి అని హెచ్చరించారు. విక్రయ కేంద్రాల వద్ద సంబంధిత ఆయా శాఖల అధికార యంత్రాంగం అటు వ్యాపారులతో పాటు ఇటు కొనుగోలుదారుల పట్ల చట్ట నిభంధనల



టపాసుల విక్రయదారులు, వివిద శాఖల అధికారులతో సమీక్షా సమావేశంలో ఆర్‌డిఓ వి.శ్రీనివాసరెడ్డి.

ఆచరణలో ఎలాంటి పొరబాట్లకు తావివ్వకుండా ప్రమాదాల పట్ల అప్రమత్తత అవశ్యమన్న సత్యాన్ని విస్మరించకుండా విధులను నిర్వహించాలని సూచిస్తూ తనదైనశైలిలో ఆదేశాలుగా ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రతాపరెడ్డి, అగ్నిమాపకశాఖ అధికారి, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేలు పరిహారం ఇవ్వాలి

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున**

రాప్తాడు, నవంబర్ 8 ప్రభాతవార్త



నినాదాలు చేస్తున్న సిపిఐ నేతలు

తీవ్ర వర్షాభావంతో అనంతపురం జిల్లాలో రైతులు సాగు చేసిన పంటలకు పెట్టుబడులు కూడా రాక నష్టపోయారని ప్రభుత్వం స్పష్టించి ఒక్కో రైతుకు ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున డిమాండ్ చేశారు. బుధవారం రాప్తాడు గ్రామ సచివాలయం ఎదుట సిపిఐ మండల కార్యదర్శి ఆర్.రవీంద్ర, సిపిఐ శ్రేణులతో కలిసి ధర్నా చేశారు. అనంతపురం ఆయన మాట్లాడుతూ.. గత 50 ఏళ్లలో ఈ ఏడాది తీవ్ర కరువు వచ్చిందని వర్షాలు రాకపోవడంతో లక్షలాది ఎకరాల్లో పంటలు కూడా సాగు చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. అదే విధంగా హెచ్ఎల్‌సి కెనాల్‌కు నీరు రాకపోవడంతో ఆయకట్టు కింద వేసిన పంటలు కూడా బీళ్లుగా మారిపోయాయన్నారు. హంద్రీనీవా కాలువ నుంచి నీళ్లు వచ్చే పరిస్థితి కూడా లేదన్నారు. పూర్తిగా పంటలు నష్టపోయినా కూడా ప్రభుత్వం నేటికీ కరువు నష్టాన్ని అంచనా వేయకపోవడం దారుణమని మండి పడ్డారు. తక్షణమే రైతులు తీసుకున్న బ్యాంకులోని పంట రుణాలను మాఫీ చేయాలన్నారు. అదే విధంగా కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు అనేక గ్రామాల్లో తాగునీటి సమస్య కూడా నెలకొందన్నారు. జిల్లాలోని 31 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలన్నారు. నష్ట పోయిన పంటలకు పంటల వారీగా నష్టపరిహారం మంజూరు చేయాలన్నారు. పంటలు వేయని వారికి ఎకరాకు రూ.15వేలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద రైతులకు, కూలీలకు తక్షణమే పనులు కల్పించాలన్నారు. బోరు బావులు కింద సాగు చేసే పంటలకు ప్రభుత్వ తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని మాటల్లో చెబుతోంది కానీ చేతల్లో చేసిందేమీ లేదన్నారు. డిమాండ్లకు స్పందించని పక్షంలో ఈ నెల 14, 15 తేదీల్లో తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం గ్రామ సచివాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు చలపతి, రసూల్, నారాయణస్వామి, శీనప్ప, శాంతి, మంజుల, ప్రమీళ తదితరులు పాల్గొన్నారు.

# గర్భాశయ కేన్సర్‌ను కనుగొనే యంత్రాన్ని ఎఫ్‌పీఏఐకు విరాళం

బళ్లారి, నవంబర్08, ప్రభాతవార్త;



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గాలి లక్ష్మిఅరుణ

భారతీయ కుటుంబ యోజన సంఘం (ఎఫ్‌పీఏఐ) బళ్లారి శాఖ స్వర్ణ మహోత్సవాల ఆచరణ సందర్భంగా మహిళలకు ఒక విశేషమైన కానుక అందజేసింది. గర్భాశయ కేన్సర్‌ను కొనుగొనే యంత్రం అందుబాటులోకి తెచ్చింది. బళ్లారి జిల్లాలో ఇటువంటి అత్యాధునిక యంత్రాంగం కలిగి ఉన్న సంస్థగా భారతీయ కుటుంబ యోజన సంఘం కార్యాలయానికి దక్కింది. మాజీ మంత్రి గాలి జనార్ధన్‌రెడ్డి సతీమణి గాలి లక్ష్మిఅరుణ ఇందుకోసం రూ.5 లక్షలు విరాళం అందజేశారు. ఈ నేపథ్యంలో సదరు యూనిట్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. మహిళల ఆరోగ్యం దృష్ట్యా ఈ యంత్రాన్ని కొనుగోలు చేసి తాను ఎఫ్‌పీఏఐకు అందజేసినట్లు, ఎంతో ఖర్చుతో కూడుకున్న పరీక్షలు జన సామాన్యులు ఈ సంస్థ కార్యాలయానికి వచ్చి చేయించుకోవచ్చునని తెలిపారు. గర్భాశయ కేన్సర్‌తో బాధపడే వారిని తాను చూసినట్లు, ఈ యంత్రం సాయంతో గర్భాశయ కేన్సర్‌ను మొదటిదశలోనే గమనించి నివారించుకోవచ్చునని చెప్పారు. బళ్లారితో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మహిళలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వైద్యాధికారి రమేష్‌బాబు ఈ యంత్రాన్ని కలిగి ఉన్న ఫ్యామిలీ ప్లానింగ్ అసోసియేషన్, అందుకు ఉదారంగా విరాళం ఇచ్చిన లక్ష్మిఅరుణకు అభినందనలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు టీజీ విఠల్, డాక్టర్ అనురాధ, స్త్రీ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ రుక్సార్‌భాను, డాక్టర్ భాగ్య, విష్ణు, మేనేజర్ విజయలక్ష్మి, సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించి ఎస్ఎస్ఎల్‌సీలో ఉత్తీర్ణత శాతం పెంచండి

**- జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్‌మిశ్రా**

బళ్లారి, నవంబర్08, ప్రభాతవార్త;



విద్యాశాఖ అధికారుల ప్రగతి పరిశీలన సభలో ప్రసంగిస్తున్న జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్‌మిశ్రా

విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించి, ధైర్యంగా వార్షిక పరీక్షలు రాసేందుకు సన్నద్ధం చేయాలని జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్‌మిశ్రా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పిలుపునిచ్చారు. జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, జిల్లా విద్యాశాఖల ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరపు ఎస్ఎస్ఎల్‌సీ వార్షిక ఫలితాలు-పారదర్శకంగా పరీక్ష జరిపేందుకు తీసుకోవాల్సిన చర్యలు గురించి జెడ్పీ హాలులో జరిగిన ప్రగతి పరిశీలన సభకు అధ్యక్షత వహించి మాట్లాడారు. బళ్లారి జిల్లాలో ఈసారి ఎస్ఎస్ఎల్‌సీ పరీక్షల ఉత్తీర్ణత శాతం పెంచే దిశలో అడుగులు వేయాలని, అలాగే అధిక స్థాయిలో ర్యాంకులు సాధించి జిల్లాకు పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని, ఇందుకు అవసరమైన మార్గదర్శకం, సహకారం జిల్లా యంత్రాంగం నుంచి, జిల్లా విద్యాశాఖకు అందజేస్తామని పేర్కొన్నారు. జెడ్పీ సీఈఓ రాహుల్‌శరణప్ప సంకనూరు మాట్లాడుతూ జిల్లాలో ఉన్నతపాఠశాలలకు అవసరం మేరకు గెస్ట్ టీచర్‌లను నియమించినట్లు, ఎస్ఎస్ఎల్‌సీ ఫలితాల సాధనలో జిల్లాను ముందుకు తీసుకొచ్చేందుకు ఉపాధ్యాయులు శ్రమించాల్సి ఉన్నదన్నారు. జిల్లా పంచాయతీనుంచి ఆశించినస్థాయిలో ఫలితాలు రాబట్టేందుకు ప్రతిబింబ కార్యక్రమం కింద గైడ్ పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుంది. జిల్లా ఖనిజ నిధి కింద 9, 10 తరగతులకు చెందిన విద్యార్థులు ప్రతి ఆదివారం విద్యార్థి విహారం పేరిట యాత్రలు చేపట్టేందుకు అవకాశం కల్పించామని తెలిపారు. అలాగే ప్రశ్నపత్రాలకు ఖర్చుమొత్తాన్ని కూడా భరిస్తుంది. 15 రోజులకొకసారి టెస్ట్‌పరీక్షలుజరిపి ఫలితాల విశ్లేషణ చేయడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో గెస్ట్ టీచర్‌లకు కూడా తగు రీతిలో శిక్షణ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. బళ్లారి జిల్లా ఈసారి ఎస్ఎస్ఎల్‌సీ పరీక్షల ఉత్తీర్ణత శాతాన్ని ముందు వరుసలోకి తీసుకెళ్లేందుకు జిల్లాయంత్రాంగం, జిల్లా పంచాయతీ సన్నద్ధంగా ఉన్నదని, పిల్లలకు బెస్ట్ ప్రాక్టీస్ చేయడం ద్వారా జిల్లా ఉత్తమ ఫలితాలు సాధించేందుకు నాలుగు నెలల్లో ఉపాధ్యాయులు, అతిథి ఉపాధ్యాయులు ఉత్తమరీతిలో కార్యం నిర్వహించాలని పిలుపునిచ్చారు. సభలో 6 నుంచి 8వ తరగతులకు నియామకమైన జీపీటీ ఉపాధ్యాయులకు నియామక పత్రాలనుఅందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్‌మిశ్రా ఎస్ఏ-1 పరీక్ష ప్రశ్నపత్రం ఖర్చు డబ్బును చెక్ ద్వారా డీడీపీఐ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి ప్రాథమిక పాఠశాలల పిల్లలు క్రీడా పోటీల్లో విజేతలై జాతీయస్థాయి క్రీడలకు ఎన్నికైన 8 మంది విద్యార్థులకు సన్మానించి ప్రోత్సహించారు. ఈ సందర్భంలో జిల్లా నోడల్ అధికారి ఎ.కె.సత్యనారాయణ, పాఠశాలల విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎ.హనుమక్క మధ్యాహ్న భోజనం పథకం శిక్షణాధికారి శేఖర్, బళ్లారి తూర్పు విభాగం బీఈఓ నైమూర్ రహమాన్, తాలూకా బీఈఓ సిద్ధలింగమూర్తి, వివిధ తాలూకాల నుంచి వచ్చిన బీఈఓలు, ఎస్ఎస్ఎల్‌సీ నోడల్ అధికారులు, నాలుగు తాలూకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సిపి నుంచి కాంగ్రెస్ పార్టీలోకి

అగళి, నవంబర్ 8 ప్రభాతవార్త


మాజీ ఎమ్మెల్యే సుధాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న దృశ్యం

మాజీ ఎమ్మెల్యే సుధాకర్ మండలంలో గత నాలుగు రోజులుగా సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ప్రజల ఆశీస్సుల కోసం ముందడుగు అనే కొత్త కార్యక్రమం చేపట్టి పల్లెల్లో ప్రజలతో మమేకమై తిరుగుతున్నారు. అందులో భాగంగా కరిదాసనపల్లి మాజీ సర్పంచు తిప్పయ్యస్వామి, వైఎస్ఆర్సిపిని వీడి మాజీ ఎమ్మెల్యే సుధాకర్ సమక్షంలో వైఎస్ఆర్సిపిని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లోకేష్ తెలిపారు. తిప్పేస్వామితోపాటు వారి అనుచరులు కూడా పార్టీలో చేరినట్లు తెలిపారు. అదే విధంగా పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ కరిదాసనపల్లి లింగమ్మ, రాజ్‌కుమార్ బుధవారం వైఎస్ఆర్సిపిని వీడి మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌తో తనతోపాటు అనుచరులతోపాటు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కన్వీనర్ లోకేష్ తెలిపారు.

## మద్దతు ధరతో రాగులను కొంటున్నాం.. ఏఓ శేఖర్‌నాయక్

అగళి, నవంబర్ 8 ప్రభాతవార్త


రాగులను కొనుగోలు చేస్తున్న దృశ్యం

రైతులు కష్టపడి పండించిన రాగి పంటను రాగులను మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నట్లు ఏఓ శేఖర్ నాయక్ తెలిపారు. రైతులు పండించిన రాగులను పి.బ్యాడిగెర, అగళి ఆర్‌బికె కేంద్రాల ద్వారా క్వింటాల్ రాగులను రైతుల నుంచి 3,846 రూపాయలకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వాటికి డబ్బులను 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమా చేస్తామని తెలిపారు. దళారుల బెడద, కమిషన్ల బెడద ఉండదని, రైతులకు మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వీరి వెంట ఆర్‌బికె ఉద్యోగి సుమా, రైతులు ఉన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

రొద్దం, నవంబర్ 8 ప్రభాతవార్త


దెబ్బతిన్న వరి పంటలను పరిశీలిస్తున్న దృశ్యం

కలిపి గ్రామంలోని వర్షాలకు నేలకొరిగిన వరి పంటను గ్రామ ఉద్యాన సహాయకులతో పాటు సంబంధిత రైతులతో సందర్శించడం జరిగింది. అధిక వర్షం, ఈదురు గాలుల వల్ల కలిపి రెవెన్యూ గ్రామ పరిధిలో సుమారుగా 318 ఎకరాలు వరి నేలకొరగడం జరిగింది. మండల వ్యాప్తంగా 390 ఎకరాలు నేలకొరిగింది అని ప్రాథమిక నివేదికపై అధికారులకు పంపడం జరిగింది. వర్షాలు తగ్గి నీటి నిల్వ తగ్గాక ప్రతి పొలాన్ని సందర్శించి సమగ్ర నివేదిక పంపడం జరుగుతుంది అని రైతులకు తెలియజేయడం జరిగింది. పొలంలో ఉన్న మురుగు నీటిని తీసివేసి కోత దశలో ఉన్న వరికి లీటరు నీటికి 50గ్రాముల ఉప్పుద్రావణాన్ని పిచికారి చేసుకుంటే మొలక శాతం రావడం తగ్గుతుందని నివారణ చర్యలు తెలియజేయడం జరిగింది.

## అంగన్‌వాడీని ఆకస్మిక తనిఖీ చేసిన సిడిపిఓ

అగళి, నవంబర్ 8 ప్రభాతవార్త


అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అగళిలో మూడు అంగన్‌వాడీ కేంద్రాలను ఏకధాటిగా సిడిపిఓ నాగమల్లేశ్వరి సూపర్‌వైజర్ లీలావతిలు పరిశీలించారు. పిల్లలకు ఇచ్చే మెనూను చిన్నారుల ఇళ్లకు వెళ్లి తెలుసుకున్నారు. కోడిగుడ్లు, పాలు, చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు చేరుతుందా లేదా, పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అన్న విషయాన్ని కేంద్రాన్ని పరిశీలించడంతోపాటు చిన్నారుల తల్లుల ఇంటికి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలన జరిపారు. కేంద్ర పరిశీలనపై సంతృప్తిని వ్యక్తం చేశారు. వీరి వెంట అంగన్‌వాడీ టీచర్లు సావిత్రమ్మ, రమామణి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీని, చేసిన అభివృద్ధిని ప్రజలు మరువరు

### - మాజీ ఎమ్మెల్యేసుధాకర్

అగళి, నవంబర్ 8 ప్రభాతవార్త


ప్రజలతో మమేకమై మాట్లాడుతున్న సుధాకర్

గత నాలుగు రోజులుగా మాజీ ఎమ్మెల్యే సుధాకర్ అగళి మండలంలో పర్యటిస్తున్నారు. ప్రజల ఆశీస్సుల కోసం ముందడుగ ద్వారా గ్రామాల్లోకి వెళ్లి ప్రజలను ప్రత్యక్షంగా కలుస్తున్నారు. బుధవారం అ ల్లికెర, ఇనగలూరు, కరిదాసనపల్లి, కమరేపల్లి తదితర గ్రామాల్లో పర్యటించి మాజీ మంత్రి రఘువీరారెడ్డి తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలుపుతూ మరొక్కసారి మమ్మల్ని ఆశీర్వదించాలీని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు శాశ్వతమైన పనులను చేసిందని పేదలకు ఇళ్లు, రేషన్‌కార్డులకు 10 రకాల వస్తువులు, పెన్షన్లు, విద్యుత్, రోడ్లు, ఇలా అభివృద్ధిని కాంగ్రెస్ పార్టీ పరుగెత్తించిందని, పల్లెల్లో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ తగ్గలేదని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యమని అన్నారను. వీరి వెంట ఆ పార్టీ అధ్యక్షులు లోకేష్, మాజీ సర్పంచు రాజన్న, కోడిపల్లి మంజునాథ్, బిఎల్‌గౌడ, నర్సెగౌడ, నర్సప ్ప, సన్నప్ప, ప్రకాష్, శివన్న, నరసింహయ్య, హనుమంతరాయప్ప, నాగరాజు, చిక్కవన్నప్ప, వన్నేశప్ప ఉన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

అమరాపురం,నవంబర్ 8,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలోని సమావేశ భవనం నందు గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మునిస్వామి తెలిపారు. ఈ కార్యక్రమం ఎంపిపి ఈరన్న అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగిందని దీనికి జడ్పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కోఆప్షన్ మెంబర్ మండలస్థాయి ముఖ్య అధికారులు పాల్గొని ఆ శఖల ప్రగతి నివేదికను తప్పని సరిగా తీసుకోని వచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-గడప గడపకు వెళ్లి ప్రభుత్వం చేసిన మంచిని వివరించండి**

**-పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపు**

ఉరవకొండ, నవంబర్ 8 ప్రభాతవార్త


వై.విశ్వేశ్వరరెడ్డి

వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని అధికార యంత్రాంగం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఇంటింటికీ వెళ్లి తెలియజేయాలన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలన గూర్చి ఆధారాలతో ప్రజలకు తెలియజేసి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా జరిగిన ప్రయోజనాన్ని వివరించారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థలు, ఆసుపత్రుల్లో జరిగిన ఆధునికీకరణను గూర్చి వివరించాలన్నారు. ఇంగ్లీష్ మీడియం, పాఠశాలల్లో 6వ తరగతి నుంచే ఐఎఫ్‌పీ ప్యానల్స్, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబుల పంపిణీ వరకు విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులను తెలియజేయాల న్నారు. అందరికీ ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని తీసుకొచ్చిన విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, వ్యవసాయ యాంత్రీకరణ, ఆర్బీకేల వంటి వ్యవస్థతోపాటు వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులు, పారదర్శ కంగా పంట నమోదు గూర్చి వివరించారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అందుతున్న పౌర సేవలను వివరిస్తూ ప్రతి నెలా 1వ తేదీనే వాలంటీర్ల ద్వారా లబ్ధిదారులు ఎక్కడుంటే అక్కడికే వెళ్లి పింఛన్లు అందిస్తున్న విషయాన్ని తెలియజేయాలన్నారు. ఒక్క పైసా అవినీతికి తావులేకుండా, అర్హతే ప్రమాణికంగా పార్టీలు, రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను స్పష్టం తెలియజేసి ఈ ప్రభుత్వాన్ని ఆదరించాలని, రాష్ట్రానికి మళ్లీ జగన్‌నే సీయంను చేసుకుందామని కోరాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సూచించారు.

## జిల్లా ఎస్పీ అన్బురాజన్‌ను కలిసిన ఎంఆర్‌పీఎస్ నాయకులు

**-ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని వినతి**

ఉరవకొండ, నవంబర్ 8 ప్రభాతవార్త


జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్‌ను కలిసిన ఎంఆర్‌పీఎస్ నాయకుల దృశ్యం

జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్‌ను ఎంఆర్‌పీఎస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఎస్పీను కలిసిన ఎంఆర్‌పీఎస్ ఉరవకొండ తాలుకా అధ్యక్షుడు రాంపురం చెన్నప్ప, ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల సురేష్‌లు నూతనంగా బాధ్యతలు చేపట్టినందుకు ఎస్పీకు శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం..!

**-స్వచ్ఛంధంగా సెలవు ప్రకటించిన ప్రైవేటు విద్యాసంస్థలు**

**-కడప ఉక్కు ప్రారంభించి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి**

**-ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్ఏ, టీఎన్ఎస్ఎఫ్, ఆర్ఎస్‌యూ**

ఉరవకొండ, నవంబర్ 8 ప్రభాతవార్త


ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బంద్ చేయించి ఆందోళన చేస్తున్న వివిధ విద్యార్థి సంఘాలు

కడప ఉక్కు పరిశ్రమను ప్రారంభించాలని, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలన్న డిమాండ్‌తో జరిగిన రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగంగా ఉరవకొండలో బంద్ బుధవారం విజయవంతం అయింది. విద్యార్థి సంఘాల పిలుపుతో ప్రైవేటు విద్యాసంస్థలకు ఆయా యాజమాన్యాలు సెలవు ప్రకటించగా ప్రభుత్వ విద్యాసంస్థలను విద్యార్థి సంఘాల నాయకులు బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దార్థ, ఐసా జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిరంజీవి, తాలుకా కార్యదర్శి హరున్ రషీద్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుధాకర్, ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షుడు ప్యారం భరత్, ఆర్ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు భీమేష్ తదితరులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని దుయ్యబట్టారు. దేశంలో ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని గొప్పలుచెప్పి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం ఎక్కడా ఉద్యోగాలు కల్పించిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలోనూ జగన్ ప్రభుత్వంలో అదే జరిగిందన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని విశాఖపట్నంలో దాదాపు వెయ్యి రోజుల నుంచి వామపక్ష విద్యార్థి యువజన, కార్మిక సంఘాలు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా ప్రభుత్వాల్లో చలనం లేదన్నారు. కేం ద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కుమ్మక్కై విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరించాలని చూస్తున్నాయన్నారు. వేలు, లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న పరిశ్రమలను ప్రైవేటీకరించి కార్పొరేట్లకు ఈ ప్రభుత్వాలు సాగిలం పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హిరణ్య, సతీష్, ఇర్షాద్, శర్మస్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## కుంచిటి వక్కలిగ ఓబీసీ అంశాన్ని ముఖ్యమంత్రి జగన్ దృష్టికి

### - రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్

అమరాపురం,నవంబర్ 8,ప్రభాతవార్త:


ముఖ్య మంత్రిని కలసిన దృశ్యం

మడకశిర నియోజకవర్గంలోని కుంచిటి వక్కలిగలను ఓబీసీ జాబితాలో చేర్చే అంశాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు రాష్ట్ర వక్కలిగ కార్పోరేషన్ డైరెక్టర్ రాజేశ్వరి శంకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం పుట్టపర్తి ఎయిర్ పోర్టులో ముఖ్య మంత్రిని కుంచిటి వక్కలిగ కార్పోరేషన్ డైరెక్టర్ రాజూశ్వరి శంకర్‌రెడ్డి.అమరాపురం మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్‌లు కలిశారు.ఈ సందర్భంగా కుంచిటి వక్కలిగలను కేంద్ర ప్రభుత్వం ద్వారా ఓబీసీ జాబితాలో చేర్పించాలని కోరుతూ సీఎం వైఎస్ జగన్‌కు వినతి పత్రం సమర్పించారు.అదేవిధంగా మడకశిర నియోజకవర్గంలోని ప్రభుత్వం అందించే ఇండ్ల విషయంగా ఇప్పటి వరకు అమరాపురం మండలం నందు ఇండ్ల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు తమరు స్పందించి నారుపేదలకు న్యాయం చేయాలని మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ ముఖ్య మంత్రి జగన్ దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై స్పందించిన ముఖ్య మంత్రి ఓబీసీ జాబితాలో చేర్పించడానికి ఇది వరకే కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందించామన్నారు.అదేవిధంగా ఇండ్లు,కమ్యూనిటీ భవనాల విషయంగా సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు.

## అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోండి

-కరవు మండలాల జాబితాలో బెలుగుప్ప, బొమ్మనహాల్, యల్లనూరును చేర్చండి-వాతావరణ ఆధారిత కాకుండా పంట ఆధారిత భీమా అమలు చేయండి-జీడిపల్లి రిజర్వాయర్‌ను మరో 4 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం పెంచాలి-ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికు విన్నవించిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, నవంబర్ 8 ప్రభాతవార్త


ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికు వినతిపత్రవ అందిస్తున్న ఎమ్మెల్సీ

అనంతపురం జిల్లాలోని బెలుగుప్ప, బొమ్మనహాల్, యల్లనూరు మండలాలను కరవు మండలాల జాబితాలో చేర్చి 31 మండలాలనూ కరవు మండలాలుగా ప్రకటించి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగనో్మహన్‌రెడ్డికు ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి కోరారు. సీయం మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తికు వచ్చిన సందర్భంగా ఆయన్ను స్వాగతం పలికి ఈ మేరకు వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో వర్షాలు లేకపోవడంవల్ల కరవు పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. ప్రభుత్వం వాతావరణ ఆధారిత బీమా కాకుండా పంట ఆధారిత బీమా అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, పంటనష్ట పరిహారం ఇవ్వడానికి విధించిన 5 ఎకరాల షరతులను తొలగించి భూమిలో సంబంధం లేకుండా ఎన్ని ఎకరాల భమున్నా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జీడిపల్లి రిజర్వాయర్‌లో క్రిష్ణా జలాలు అదనంగా మరో 4 టీఎంసీల నీటి సామర్థ్యం పెంచేందుకు చర్యలు తీసుకుంటే దాదాపు 4.85 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. జీడిపల్లి రిజర్వాయర్ తాగునీటి అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతోందని సాగునీటికి కూడా ఉపయోగపడేలా ప్రాజెక్టు ఆధునికీకరణకు ఆమెదం తెలిపి రాయలసీమ ప్రాంతాన్ని సస్యశామలం చేయాలని కోరారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద వివిధ గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్నటువంటి గ్రీన్ మెంబర్లకు ప్రతిపెల అందాల్సిన జీతభత్యాలు అందక వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కేవలం నెలకు 6,000 జీతంతో స్వచ్ఛధంగా వారు స్వచ్ఛభారత్ మిషన్ కింద పనిచేస్తున్నారన్నారు. హంద్రీనీవా 33, 36వ ప్యాకేజీల కింద భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది కాబటి వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి భూ నిర్వాసితులందరికీ తక్షణం ఆర్థిక సాయాన్ని మంజూరు చేయాలని సీయంకు విన్నవించినట్లు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి వివరించారు.

## సత్యసాయి జిల్లాలో అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

మడకశిర నవంబర్ 08 ప్రభాతవార్త;


జేసికి వినతిపత్రం ఇస్తున్న బిజేపి నాయకులు

సత్యసాయి జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం సత్యసాయి జిల్లాలోని జాయింట్ కలెక్టర్ మరియు వ్యవసాయశాఖ జేడికి బిజేపి నాయకులు వినతిపత్రాన్ని అందించారు. సత్యసాయి జిల్లాలోని రైతులు సాగు చేసిన పంటలు తీవ్ర వర్షభావం కారణంగా పంటలు ఎండిపోయి తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఎదుర్కొంటున్నారని సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 40 మండలాలు కరువుతో కొట్టుమిట్టాడుతుండగా రాష్ట్ర ప్రభుత్వం కేవలం 21 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని అన్నారు. ఇంక మిగిలిన మండలాలు 19 మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని బిజెపి నాయకులందరు కలసి వినతి పత్రాన్ని అందజేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా కిసాన్ మోర్చా జనరల్ సెక్రెటరీ కాసెట్టి రామ్మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డరంగేగౌడు, అంజనరెడ్డి, నాగరాజు, యాదవ జిల్లాన ఉపాధ్యక్షులు, కిసాన్ మోర్చా వెంకట్రామరెడ్డి, కిసాన్ మోర్చా, బ్యాంక్ సెల్ కన్వీనర్ నారాయణప్ప, మండల అధ్యక్షులు శంకర్‌రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు సాకే రామాంజినేయులు, సత్యసాయి పట్టణ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కరవు సహాయక చర్యలు చేపట్టాలని నేడు సీపీఐ ఆందోళన

**-గంజి తాగుతూ ప్రభుత్వ వైఖరిపై నిరసన తెలుపనున్న నాయకులు**

ఉరవకొండ, నవబర్ 8 ప్రభాతవార్త

జిల్లాలో అన్ని మండలాలను కరవు మండలాలుగా ప్రకటించి కరవు సహాయక చర్యలు చేపట్టాలన్న డిమాండ్‌తో గురువారం ఉదయం 10.30 గంటలకు నియోజకవర్గ కేంద్రం ఉరవకొండ పట్టణంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్లాక్‌టవర్ కూడలిలో గంజి తాగుతూ ప్రభుత్వ వైఖరిపై నిరసన తెలియజేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ఉరవకొండ, విడపనకల్లు, కూడేరు, వ జ్రకరూరు మండలాలను కరవు మండలాలుగా ప్రకటించిన ప్రభుత్వం బెలుగుప్ప మండలంను ప్రకటించలేదన్నారు. నష్టపోయిన రైతులకు పంటనష్ట పరిహారం అందించాలని, కరవు సహాయక చర్యలు చేపట్టాలని జరుగుతున్న ఆందోళన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్ హాజరవుతున్నారని అన్నారు.

## రాష్ట్రాభివృద్ధి జరగాలంటే టీడీపీ రావాలి

రామగిరి, నవంబర్ 8 ప్రభాతవార్త


ఏడు గుర్రాల పల్లిలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

రాష్ట్రాభివృద్ధి జరగాలంటే టీడీపీ రావాలని టిడిపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఏడుగుర్రాల పల్లి గ్రామంలో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తున్నారు. ఈ పథకాలకు ఎటువంటి షరతులు ఉండవన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రాభివృద్ధి తోపాటు ఉద్యోగాల కల్పన పరిశ్రమలు వస్తాయన్నారు. వైసీపీ ప్రభుత్వం మాటలుచెప్పి ప్రజలను మోసంచేస్తోందని, ఇప్పటికే అక్కడక్కడ దుష్ప్రచారం మొదలు పెట్టిందన్నారు. ఈ విడత కూడా తామే గెలుస్తానని ప్రచారం చేస్తూ ప్రజలను మభ్య పెడుతుందన్నారు. వారికి అలాంటి అవకాశాలు లేవని ప్రజలుఅప్రమత్తంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతీ ప్రసాద్, మాజీ జడ్పిటిసి రామ్మూర్తినాయుడు, మాజీఎంపిపిలు బడగొర్లఆంజినేయులు, పరందామ యాదవ్, తెలుగుయువతశ్రీధర్‌నాయుడు, బోయరామాంజినేయులు, శివకుమార్, బడగొర్లనాగరాజు, చిత్తరంజన్, బాపిరాజు, మధు, రామాంజినమ్మ పాల్గొన్నారు.

## తక్షణమే ప్రభుత్వం సాయం అందించాలి : బికె.పార్థసారధి


అకాల వర్షానికి నేలరాలిన వరిమళ్లను పరిశీలిస్తున్న బికె.పార్థసారధి తేదేపా నాయకులు

రొద్దం, నవంబర్ 8 ప్రభాతవార్త

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కలిపి పంచాయితీలో వేసిన వరుమల్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. అధికారులు ప్రజా ప్రతినిధులు నష్ట పరిహారం అంచనా వేసి తక్షణమే సాయం అందించాలని సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బికె.పార్థసారధి వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం మండల పరిధిలోని కలిపి పంచాయితీలో రైతులు వేసిన వరి మడులను బికె.పార్థసారధి తేదేపా నాయకులు పరిశీలించి నేలకొరిగిన వరి మల్లను చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. నష్టపోయిన రైతులను అడిగి నారు పోసినప్పటి నుండి కోత దశ వచ్చే వరకు ఎంత పెట్టుబడి ఖర్చు అయిందని అడిగి తెలుసుకున్నారు. చేతికొచ్చిన పంట నోటికి రాకపోవడం అంటే ఇదేనేమో అని రైతు ఆరుగాలం కష్టించి కోత దశ వచ్చాక అకాల వర్షాలతో కలిపి పంచాయితీలో దాదాపు 500 ఎకరాలు పంట నష్టపోయారన్నారు. అధికారులు వెంటనే నివేదికలు తయారు చేసి ఉన్నతాధికారులు దృష్టికి తీసుకుపోయి నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా తేదేపా హయాంలో అకాల వర్షాలతో పంటు నష్టపోతే ఎప్పటికప్పుడు నష్ట పరిహారం అందించే వారని వైసీపీ ప్రభుత్వంలో రైతు కంట కన్నీరు తెప్పిస్తున్నారని రైతు దేశానికి వెన్నెముఖ అలాంటి రైతు ఈ రోజున పట్టించుకున్న పాపన పోలేదన్నారు. ఈ కార్యక్రమంలో శుభ రత్నమ్మ, ఈ చిన్నపయ్య, నరహరి, బికె.సాయి హరీష్, మురళీనాయుడు, రాము, ఫక్రుద్దీన్, రైతులు తదితరులు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రబీ సీజన్లో వేరుశెనగ విత్తన కాయలను రైతులకు అందించండి

### - టిడిపి నాయకులు వినతి

అమరాపురం,నవంబర్ 8,ప్రభాతవార్త:


వినతి అందిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం నందు మండల టిడిపి నాయకులు వ్యవసాయ అధికారి మంజునాథ్‌ను కలసి రైతులకు రబీ సీజన్ కింద వేరుశెనగ విత్తన కాయలను పంపిణి చేసి అదుకోవాలని మండల కన్వీనర్ గణేష్,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్,పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యాక్షులు రఘు,మండల తులుగు యువత అధ్యక్షులు నాగరాజులు వినతి సమర్పించారు.ఈ కార్యక్రమం నందు మాజీ ఎంపిపి రామిరెడ్డి,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మంజునాథ్ యాదవ్,రాష్ట్ర బీసి సెల్ సాధికారిక సభ్యులు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో రైతులకు సరైన సౌకర్యాలు సకాలంలో అందడం లేదని వారు పేర్కొన్నారు.రబీ సీజన్ నందు రైతులు వ్యవసాయ బోర్ల కింద వేరుశెనగ విత్తన సాగు చేయడం జరుగుతుందని అయితే ఇప్పటి వరకు రబీ వేరుశెనగ కాయలు రాకపోవడం ద్వారా రైతులు ప్రైవేట్ మార్కెట్లలో కోనలేక ఇబ్బందులు పడుతున్నట్లు తక్షణమే అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.అదేవిధంగా రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు కావలసిన సౌకర్యాలను కల్పించాలని వారు డిమాండ్ చేశారు.దీనికి స్పందించిన వ్యవసాయ అధికారి మీ సమస్య ను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దాదా పీర్,క్లస్టర్ ఇంచార్జ్ రవికుమార్,మహాలింగప్ప, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఉదుగురు రాజప్ప,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నప్ప,నాగరాజు,జాకీర్,శ్రీనావాస్,నీలిరంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## చిగిచెర్ల సొసైటీ భూములను యాదావిధిగా కొనసాగించాలి

ధర్మవరం,వనంబర్ 8,ప్రభాతవార్త:


వినత పత్రం అందజేస్తున్న దృశ్యం

ధర్మవరం నియోజకవర్గం చిగిచెర్ల పంచాయతీ సొసైటీ భూములు బ్రిటిష్ కాలం నాటి నుండి దాదాపు 400 ఎకరాలు సొసైటీకి సంబంధం చిన భూమి ఎస్సీ, ఎస్టీ,బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారు సాగులో ఉన్నారు.వీరు నిరుపేదలు కానీ వైసిపి నాయకులు,మండల రెవెన్యూ అధికారులు కుమ్మకై సాగులో ఉన్న వారికి భూమి చెందకుండా వైసిపి నాయకులకు,వారి బినామీలకు ఇంటికి 3 నుంచి 5 మందికి చోప్పున భూమిని పట్టాలు చేయించుకోవాలని ప్రయత్నిస్తున్నారు.చిగిచెర్ల సొసైటీ భూమిని యధావిధిగా కొనసాగించాలని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదేశాల మేరకు తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అరవిందరెడ్డి మాట్లాడుతూ ఎటెవంటి సరిస్థితిలో సోసాటీ భూములను పంచడానికి వీలు లేదు,అలాగే ఈ భూమి న్యాయస్థానం పరిధిలో ఉంది,న్యాయ పోరాటం చేస్తున్నాం.ఈ భూమి ఎస్సీ,ఎస్టీ,బీసిలకే చెందాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.సొసైటీ భూములను పంచాలని చూస్తే అడ్డుకుంటాం.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆరవిందరెడ్డి,గండమనేని నారాయణస్వామి, మార్కెట్ రహీం,దస్తగిరి,తేజ,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నసనకోటలో ఘనంగా వాల్మీకి జయంతి

రామగిరి, నవంబర్ 8 ప్రభాతవార్త


వాల్మీకి జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని నసనకోట గ్రామం లో వాల్మీకి సోద రులు బుధవారం వాల్మీకి మహర్షి జయంతిని భక్తి శ్రద్ధలతో జరుపు కున్నారు. గ్రామ నడిబొడ్డున ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుష్ప అలంకరణ చేశారు. గ్రామంలో వాల్మీకి సోదరుల ఇళ్ల నుంచి జ్యోతులు, బోనాలతో ఊరేగింపుగా వచ్చి వాల్మీకి మహర్షి విగ్రహానికి సమర్పించుకున్నారు. వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ఊరేగించారు.

05ATP08_05ATP08.qxd 08-11-2023 PM 11:49 Page 1



# విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ ఆపాలి - విద్యా సంస్థల బంద్



సమావేశంలో మాట్లాడుతున్న ఆఎస్‌వైఎఫ్ నాయకులు

ఓబుళదేవరచెరువు, నవంబర్ 6, ప్రభాతవార్త : విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ వెంటనే ఆపాలని, కడప ఉక్కు పరిశ్రమను తక్షణం ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బుధవారం రాయలసీమ స్టూడెంట్ యూత్ ఫెడరేషన్ పుట్టపర్తి డివిజన్ నాయకుడు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విద్యా సంస్థలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌వైఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు.

విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ పేరుతో దాదాపుగా 33 వేల ఎకరాల భూమిని ఆదానీలకు నరేంద్ర మోది ప్రభుత్వం కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉందన్నారు. ప్రతి యేటా కోటి మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని అధి ఆరచరణలో కార్యరూపం దాల్చలేదన్నారు. కడపు ఉక్కు పరిశ్రమకు రూ 1000 కోట్లుతో వైఎస్సార్ స్టీల్ కార్పొరేషన్ పేరుతో పనులు ప్రారంభిస్తామన్న సిఎం నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికి పనులు ప్రారంభం కాలేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీ కరణ ఆపాలన్నారు. లేని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌పి మండల కార్యదర్శి శశికుమార్, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేతకాక అసత్యాలతో ప్రజలను మభ్యపెడుతున్న సిఎం

## - టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజులునాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న రామాంజులునాయుడు

ఓబుళదేవరచెరువు, నవంబర్ 6, ప్రభాతవార్త : సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి అభివృద్ధి చేతకాక రైతులకు మేలు చేశాం అంటూ అసత్య ప్రేలాపనలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ కాలవెల్లదీస్తున్నాడని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజులునాయుడు విమర్శించారు. బుధవారం ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ.....రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతులును ఉద్దేశించి అన్ని అసత్యాలే మాట్లాడారన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగ్నరేళ్లు అవుతున్నా రైతు సంక్షేమానికి చేసింది శూన్యం అన్నారు. స్పికంర్లు, డ్రిప్పు పరికరాలు, రైతు రథాలు, వ్యవసాయ పరికరాలు ఏ ఒక్కరికైనా ఇచ్చారని అని సూటిగా ప్రశ్నించారు. రైతు భరోసా కేంద్రాలు అలంకార ప్రాయాలుగా మిగిలిపోయాయే కాని దాని అవి ఏమాత్రం రైతులకు ఉపయోగకరంగా లేవన్నారు. ప్రతి యేటా పంటలు సాగు చేసి రైతన్నలు ఆర్థికంగా నష్టపోతున్నా ఎ ఒక్కరైతు ఇన్‌పుట్ సబ్సిడీ, పంటనష్టపరిహారం ఇచ్చి ఆదుకున్నారనని ప్రశి ్నంచారు. అభివృద్ధి చేతకాక ప్రతిపక్ష నేత చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం కుట్రపూరితం అన్నారు. సత్యసాయిజిల్లాలో అన్ని మండలాల్లో తీవ్ర అనావృష్టి కారణంగా రైతులు పండించిన పంటలు ఎండిపోయి తీవ్ర దుర్భిక్షంలో ఉంటే కరువు పరిస్థితులు ఎదుర్కొంటుంటే కేవలం 22 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించి మిగతా 11 మండాలను కరువు మండలాలుగా ప్రకటిం చకపోవడంపై రైతుల పట్ల జగన్‌కు ఉన్న చిత్తశుద్ధి ఎంటో ఆర్థం అవుతోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జిల్లాలో కరువు సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు అభినందనీయం

## - ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు



ఎ మ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జర్నలిస్టులు

కదిరి, నవంబర్ 8 ప్రభాతవార్త

జర్నలిస్టులకు మూడు సెంట్ల ఇళ్ల స్థలాన్ని కేటాయించాలంటూ కేబినెట్‌లో ఆమోదించడం అభినందించదగిన విషయమని జర్నలిస్టులు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ.. ఎటువంటి స్వార్థం లేకుండా అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలను కేటాయిస్తూ కెబినెట్‌లో ఆమోదించడం శుభ పరిణామం అన్నారు. అక్రిడిటేషన్లు లేని జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవా లన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జర్నలిస్టుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల హామీ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీకి సంబంధించి క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షించ దగ్గ విషయమన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అక్రిడిటేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టుకు త్వరలోనే ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సరైన వైద్యం లేక వెనుదిరుగుతున్న రోగులు



వైద్యుడి వివరణ కోరుతున్న సిపిఐ మండల కార్యదర్శి

నంబులపూలకుంట, నవంబర్ 8, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు వైద్య సేవలు నామమాత్రంగా అందింస్తున్నారని సిపిఐ మండల కార్యదర్శి వంకమద్ది జి. రమణ పేర్కొన్నారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు ఎటువంటి వైద్య సేవలు లేకుండా వెనక్కి పంపించడంతో పలువురు రోగులు మండల సిపిఐ నాయకులు దృష్టికి తీసుకురావడంతో అక్కడ ఉన్న వైద్య అధికారి ఆనంద్‌వర్ధన్‌ను ప్రశ్నించగా షుగర్ పరీక్షలు నిర్వహించే సిబ్బంది సెలవులో ఉండటం, బీపి చూసే యంత్రం పనిచేయకపోవడం లేదని కొంటి సాకులు చెప్పారు. మండలంలోని ఎంతో మంది రోగులు చికిత్స కోసం ఆసుపత్రికి వస్తారని, ఆసుపత్రికి వచ్చిన సమయంలో బీపి, షుగర్ పరీక్షించడానికి అందుబాటులో లేవని తెలియడం తో వారు ఆవేధన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చు రోగులకు సరైన వైద్య సదుపాయలు అందించకపోతే రోగులకు వైద్య స్థితిగతులు ఎలా ఉంటాయని మండల సిపిఐ నాయకులు ప్రశ్నించారు. సర్కార్ ఆసుపత్రిలో రోగులకు బీపి,షుగర్ వైద్య సేవలు అందుబాటులోకి రాకపోతే ఆసుపత్రి ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని మండల సిపిఐ కార్యదర్శి వంకమద్ది జి.రమణ, జిల్లా రైతు సంఘం నాయకులు సూర్యనారాయణరెడ్డి, మండల రైతు సంఘం కన్వీనర్ రాజారెడ్డిలు వివరించారు.

# జల్ దివాళి కార్యక్రమంపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ డిఇ

కదిరి, నవంబర్ 8 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ సంస్థ కార్యదర్శి అమృత్, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు జల్ దివాళి కార్యక్రమంపై బుధవారం పట్టణంలోని మున్సిపల్ హెడ్ క్వార్టర్ ట్యాంకు వద్ద మెప్మా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ మాట్లాడుతూ.. మున్సిపల్ నీటిని వినియోగించుకోవాలని, నీటిలో ఆరోగ్య కరమైన మినరల్స్ ఉన్నాయన్నారు. నీటిని వృథా చేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థలు బంద్.. విజయవంతం



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజేంద్ర ప్రసాద్

కదిరి, నవంబర్ 8 ప్రభాతవార్త

జిల్లాలో విద్యాసంస్థల బంద్ విజయవంతం అయిందని ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజేంద్ర ప్రసాద్, పవన్, ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్‌లు తెలిపారు. బుధవారం విద్యా సంస్థలు బంద్ కారణంగా వారు మాట్లాడుతూ.. విశాఖ ఉక్కు పోరాటానికి 1000 రోజులు అవుతున్న సందర్భంగా విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ, కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు

రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు బంద్ చేపట్టామని అందులో భాగంగా జిల్లాలో విద్యా సంస్థల బంద్ విజయవంతం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే

తనకల్లు, నవంబర్ 8, ప్రభాతవార్త:

మండల పరిధిలోని దేవళంతండాకు చెందిన వైసిపి కార్యకర్త బాలాజీ నాయక్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి కదిరి శాసన సభ్యులు డాక్టర్ సిద్దారెడ్డి, మండల కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, కొక్కంటి శ్రీనివాసులు నాయుడు పాల్గొని ఆతిథ్యాన్ని స్వీకరించడం జరిగింది. ఎమ్మెల్యేతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీఓ కార్యాలయం నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి



ఆర్టీఓ కార్యాలయం నిర్మాణం పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిరూరల్, నవంబర్ 8 ప్రభాతవార్త

తాడిపత్రి మండలంలోని చిన్నపొలమడ గ్రామ పంచాయతీపరిధిలో నూతనంగా నిర్మిస్తున్న ఆర్టీఓ కార్యాలయం పనులను బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్మాణం పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని రవాణశాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్యాలయం నిర్మాణం కొరకు సహాయ సహకారాలు అందించిన వారిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్యే వెంట పలువురు అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# నంద్యాల జిల్లాకు విస్తరించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సేవలు



గురుప్రసాద్ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి, నవంబర్ 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుల సేవలు నంద్యాల జిల్లాకు విస్తరించాయి. నంద్యాల జిల్లా పేరుసోముల గ్రామానికి చెందిన చాకలి గురుప్రసాద్ అనారోగ్యంతో మృతి చెందగా బంధువులు, అన్నదమ్ములు అంత్యక్రియలకు మొగ్గు చూపకపోవడంతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుల సహాయ సహకారాలు కోరినట్లు ఫౌండేషన్ అధ్యక్షులు బండారు బాలకృష్ణ తెలిపారు. బుధవారం పేరుసోముల గ్రామానికి వెళ్లి గురుప్రసాద్ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, కార్యదర్శి ఆలూరు చంద్రశేఖర్‌రెడ్డి, బడిగింజల వేణు, నాగరాజు, నిచ్చెనమెట్ల చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి - సిపిఐ

యాడికి, నవంబర్ 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయం ఆవరణం సచివాలయం-4 సమీపంలో సిపిఐ జిల్లా నాయకులు జాఫర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన, బైటాయింపు కార్యక్రమంలో ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని కోరారు. మండలంతో పాటు జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వర్షాభావం నెలకొందని రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో వున్నారని ప్రభుత్వం వెంటనే వారికి ఆర్థిక చేయూతనందించి ఆదుకోవాలని పత్రికా ముఖంగా తెలియచేశారు. రైతులకు న్యాయమైన ఉచిత విద్యుత్, జిల్లా వ్యాప్తంగా వున్న అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని తదితర డిమాండ్లను పత్రికా ముఖంగా ప్రభుత్వానికి తెలియచేశారు. రాష్ట్ర రైతుల పరిస్థితి చాలా దయనీయంగా వుందని తెలియచేస్తూ సిపిఐ నాయకులు గంజిని ఏర్పాటు చేసుకుని ఈ బైటాయింపు కార్య క్రమంలో తాగారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రంగయ్య, మండల కార్యదర్శి వడ్డె రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# టెక్‌లో సింపోసియమ్ పోస్టర్ ఆవిష్కరణ



సింపోసియమ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

తాడిపత్రిరూరల్, నవంబర్ 8 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో సిఇసి విభాగానికి చెందిన ఈ నెల 23వతేదీన సింపోసియమ్ టెక్ బ్లేజ్ 2కె23 పేరిట నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి సింపోసియమ్ పోస్టర్‌ను బుధవారం కళాశాల సెక్రటరీ రమేష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందాధర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సింపోసియమ్‌లో అన్ని విభాగాల వారు పాల్గొనవచ్చున్నారు. దీనివల్ల విద్యార్థుల్లో కమ్యూనికేషన్స్ పెరుగుతాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రోగ్రాం కన్వీనర్ భానుప్రసాద్ మాట్లాడుతూ ఇందులో పేపర్ ప్రజంటేషన్, క్విజ్ కార్యక్రమాలు వుంటాయన్నారు. డిగ్రీ విద్యార్థులు పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో డిఒఎ నటరాజేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వివాహానికి హాజరైన రమేష్‌రెడ్డి



నూతన వధూవరులతో రమేష్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 8 ప్రభాతవార్త

పట్టణంలోని పుట్లూరురోడ్డులో వున్న సత్యసాయి ఫంక్షన్‌హాల్‌లో బుధవారం జరిగిన వివాహానికి వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా ఓబుళాపురంలో జరిగిన నిఖా వేడుకలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి చంద్ర బాబునాయుడుతోనే సాధ్యం

## - వెల్లుట్లలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ



పుట్లూరు, నవంబర్ 8 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌ను నవ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్న రాష్ట్ర భవిష్యత్తును మార్చాలన్నా కేవలం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు వల్లే సాధ్యమని టిడిపి శింగనమల నియోజకవర్గం ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. మండలంలోని వెల్లుట్ల గ్రామంలో బుధవారం బాబుతో షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మండల నాయకులతో కలిసి రానున్న 2024 ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడును భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఇంటింటికి తిరుగుతూ టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా బండారుశ్రీ మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదన్నారు. ఇచ్చిన హామీలను మరిచారన్నారు. అభివృద్ధి కావాలంటే వచ్చే ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కులశేఖర్‌రెడ్డి, గోవర్ధన్‌రాజు, రామానాయుడు, ప్రసాద్‌నాయుడు, పవన్, రవి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 14న మండల సర్వసభ్య సమావేశం



ఎంపిడిఒ వీర్రాజు

యల్లనూరు, నవంబర్ 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఈ నెల 14వతేదీ మంగళవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ వీర్రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, ఎంపిటిసిలు, సర్పం చులు తప్పకుండా హాజరు కావాలని ఆయన తెలియచేశారు.

# తాగునీటిపైపులైన్ పనులను పరిశీలించిన హర్షవర్ధన్‌రెడ్డి



పనులను పరిశీలిస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 8 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీనివాసపురంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న తాగునీటి పైపులైన్ పనులను యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. ప్రజలకు మెరుగైన తాగునీటి సరఫరా కోసం ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన కాంట్రాక్టర్‌కు సూచించారు.

# వైఎస్ఆర్ ఘాట్‌ని సందర్శించిన ఎంపిపి నారాయణరెడ్డి



వైఎస్ఆర్ ఘాట్‌ని సందర్శిస్తున్న ఎంపిపి నారాయణరెడ్డి

కూడేరు, నవంబర్ 8 ప్రభాతవార్త

ఇడుపుల పాయలోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సమాధిని బుధవారం కూడేరు ఎంపిపి నారాయణరెడ్డి సందర్శించారు. గురువారం నుంచి వై ఏ పి నీడ్స్ జగన్ కార్యక్రమం ప్రారంభమవుతున్న సందర్భంగా వైఎస్ఆర్ సమాధిని దర్శించి నివాళులు అర్పించినట్లు ఆయన తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవసరం రాష్ట్ర ప్రజలకు ఎంతో ఉందని, మరోసారి కూడా ఆయన ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ నాగార్జున రెడ్డి మంజునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

